## బాల్ వివాహ్ ముక్తి భారత్‌కు

# ఎయిడ్ సంస్థ మద్దతు

- ర్యాలీ తీస్తున్న ఎయిడ్ సంస్థ మండల కమ్యూనిటీ మొబిలైజర్ వగ్గు సోమన్న
- డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు




**పెన్‌పహాడ్ ప్రతినిధి నవంబర్ 27(నవభూమి)** ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్య వివాహ రహిత భారతదేశాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించిన నేపథ్యంలో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ సంస్థ ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాలు అవగాహన సదస్సులు జిల్లా యంత్రాంగం తో పాటు నిర్వహిస్తోంది బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహముత్ భారత్ ప్రచారాన్ని నిన్న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రారంభించిన విషయం విధితమే


అదే సమయంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కూడా జిల్లా స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా 400కు పైగా జిల్లాల్లో పనిచేస్తున్న 250 కి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవోల పార్ట్నర్లు జాతీయ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమిలో ఎయిడ్ సంస్థ భాగస్వామిగా ఉంది బాల్యవివాహాలను నిర్మూలించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిఅన్నపూర్ణాదేవి గారు నవంబర్ 27న బాల్ వివాహముక్తుభారత్ ప్రచారాన్ని ప్రారంభించిన విషయం తెలిసింది దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారని ఈ ప్రచారం ఒక్కరోజే 25 కోట్ల మంది చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా బాలివివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ఆవిష్కరించడం జరిగింది ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 50 గ్రామాలలో బుధవారం రాత్రి బాలివివాహాలకు వ్యతిరేకంగా మహిళలు స్థానిక అధికారులు యూత్ అంతా కలిసి క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారని ఇది జిల్లా వ్యాప్తంగా జరగాలని అప్పుడే బాల్యవివాహరహిత సూర్యాపేట జిల్లాను మనం చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు బాల్య వివాహరహిత భారతదేశం అనే ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చినందున ప్రతి ఒక్కరూ కూడా ఇందులో భాగస్వాములు అయి మద్దతు తెలపాలని ఎవరైనా బాలివివాహం చేస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు లేదా డయల్ 100 కు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు ఎయిడ్ సంస్థ మండల బాధ్యులు ఒగ్గు సోమన్న మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం అనేది శిక్షారమైన నేరం కాబట్టి ఇకపై ఏ ఆడపిల్ల కూడా మూగబోదని ప్రతి బిడ్డకు సరైన బాల్యాన్ని అందించేందుకు తమ శక్తి మేరకు కృషి చేస్తామని భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త గుండపునేని ఊర్మిళాదేవి, మాజీ సంఘం అధ్యక్షురాలు వగ్గు సుధా, గ్రామపంచాయతీ కారోబార్ శ్రావణ్, అంగన్వాడి ఆయా వరలక్ష్మి,గ్రామ ప్రజలు కత్తి రవీందర్, మామిడి అయోధ్య బోల్లెద్దు సంతు , కంచి మిథున్, చక్రవర్తి,సంస్థ బాధ్యులు వెంకటేష్ అలెందర్ ,అంజలి, తదితరులు పాల్గొన్నారు

## నాసిరకం విత్తనాలు

# విక్రయిస్తే కఠిన చర్యలు





# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

29 నవంబర్,2024 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# కులగణన

- మహాత్మ జ్యోతిరావు పూలేకు నిజమైన నివాళి
- ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 28:–**మహాత్మా జ్యోతిరావు పూలే134వ వర్ధంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మన మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం చారా సంతోషంగా ఉందని అన్నారు. పూలే కలలు కన్న సమాజం నిర్మాణం కోసం మన కాంగ్రెస్ పార్టీ, మన నాయకులు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కుల గణన నిర్వహిస్తున్నారన్నారు. అంతే కాదు జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రి బాయ్ పూలే మహిళా అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా మన రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని ఆయన అన్నారు. పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు. డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కిసాన్ సెల్లు అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, గుంజ శ్రీను జనార్ధన్ నాయక్, సిద్దునాయక్, బక్కయ్య, అదే విధంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలగని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 28** పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన మీ ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన కొన్ని సంఘటన నేపథ్యంలో మధ్యాహ్న భోజనం సంబంధించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఏజెన్సీ సిబ్బందికి సూచించారు. కాగా మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించడంతోపాటు పరిశుభ్రతను పాటించాలని తద్వారా అనే విద్యార్థులు ఎలాంటి అనారోగ్యాల గురి కాకుండా ఉంటారని ఆయన తెలిపారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి , జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## విగ్రహాల ప్రతిష్టాపన పోస్టర్ ఆవిష్కరణ

### విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్ని ఆవిష్కరిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 28** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో ఏర్పాటు చేయనున్న మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ జడ్పిటిసికొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన మహొూత్సవ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని భువనగిరి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు భారత లవ కుమార్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు ,చైర్మన్ కొండమడుగు ఎల్ల స్వామి ,చెన్నకేశవ దేవస్థానం చైర్మన్ సన్న నరసింహ యాదవ్ ,ఇట్టమోని నరేందర్ ,పవర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండమడుగు కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు పాండు, వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇట్టమోని మహేష్ బండారు శేఖర్ రెడ్డి ఇట్టమోని నరసింహ, ఒంటెద్దు ఎల్లయ్య ,పోతగల్ల నరసింహ, కొండమడుగు మల్లేశం, స్వామి, సత్తయ్య, నరసింహ యాదయ్య చంద్రశేఖర్ ,భాస్కర్, శ్రీకాంత్ ,తరుణ్ పాల్గొన్నారు.



## మున్సిపల్ డంపింగ్ యార్డు

# వద్దంటే వద్దు:ప్రజలు

◆ బయోమైనింగ్‌తో వాయువు కాలుష్యం,దుర్వాసన నివారణకు చర్యలు:కమిషనర్ యూసుఫ్









**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 28:-** కాలుష్యం వెదజల్లే మిర్యాలగూడ పట్టణం రాంనగర్ బంధం, మండలం గూడూరు శివారులో ఉన్న డంపింగ్ యార్డు వద్దంటే వద్దని ప్రజలు అంటున్నారు. యార్డు కాలుష్యంతో చుట్టూ పక్కల ఉన్న ప్రజలు తీవ్ర అస్వస్థతకు, అనారోగ్యానికి గురవుతున్నారని ఈ నెల26న డంపింగ్ యార్డు ముందు ప్రజలు ఆందోళన చేశారు. వ్యర్థాలను డంపింగ్ యార్డులో కాలుస్తున్నారని, దుర్వాసన దీంతో వాయు కాలుష్యాన్ని భరించలేక పోతున్నామని నాగరాజు, శ్రీనివాస్ తదితరులు ఆరోపించారు. కాలుష్యం, దుర్వాసనతో కొత్త కొత్త రోగాలు వస్తున్నాయని వారు అన్నారు. ప్రారంభంలో చెత్తా చెదారం కొద్దిగా కొద్దిగా వచ్చేదని నేడు రోజూ టన్నుల కొద్దీ వస్తున్నదని వారు అన్నారు. యార్డు తరలించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డు కాలుష్యంపై మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ దృష్టికి తీసుకురాగా యార్డులో ఉన్న చెత్తాను బయో మైనింగ్ పద్ధతి అవలంబించి వాయువు కాలుష్యం, దుర్వాసన నివారణకు చర్యలు తీసుకోనున్నామని వివరించారు. బయో మైనింగ్ పద్ధతిని తెలియ జేసే టెక్నీషియన్స్ వచ్చి శిక్షణ ఇచ్చి వెళ్తారని, త్వరలో వారు చేసి వెళ్తారని వివరించారు. ప్రస్తుతం ఆరున్నర ఎకరాలలో ఉన్న డంపింగ్ యార్డ్ సరిపోవడం లేదని మరో 20 ఎకరాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు ఈ రోజే లేఖ సమర్పించనున్నట్టు కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. 20 సంవత్సరాల క్రితం ఆరున్నర ఎకరాలలో పెరిగిందని ఇళ్లు పెరిగాయని రోజుకు 50 మెట్రిక్ టన్నుల చెత్తా చెదారం పట్టణం నుండి తరలిస్తున్నామని ఆయన తెలిపారు. పట్టణంలోని వైద్యులు వైద్య వ్యర్థాలను మున్సిపల్ చెత్తా రోడ్లపై, వాహనాలలో వేయవద్దని వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు బయో వేస్ట్ ను సేకరించే వాహనాల్లోనే వేయాలని కోరారు, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

◆ విత్తన దుకాణాలు తనిఖీ ◆ నారుమడులు పరిశీలించిన డిఎఓ శ్రవణ్ కుమార్







**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 28:-** రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు కుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి(డిఎఓ) పాల్వాయి శ్రవణ్ కుమార్ హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, రైతులకు విత్తనాలు కొన్న రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు లేనియెడల శాఖపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడ విత్తనాలు మండలంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో భాగంగా మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో వరి నారు ను సందర్శించి నారుమడి యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటం వలన నారుమడులలో పోషక లోపాలు కనిపించి అగ్గితెగులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని రైతులు రాత్రిపూట నీరు తీసివేసి పగలు పూట నీరు పెట్టుకోవాలని సూచించారు నారుమడి యాజమాన్యంలో మొదటి దశగా చిలేటెడ్ జింకు12శాతం ఇడిటిఎ, 10గ్రాములు ఐసోప్రో తయోలిన్ 50 మాల్ మందును, క్లోరో 50 ఈసీ 10 గ్రాములు ఎకరా నారుమడికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఎకరం నారుమడికి ఒక కేజీ కార్బో ఫిరాన్ గుళికలు నారు పీకే వారం రోజుల ముందు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీఏ దేవ సింగ్ నాయక్, మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి డి.సైదా నాయక్, ఏఈఓ గోపి, ఊట్లపల్లి గ్రామ రైతులు చందర్ రావు, రవి, పాల్గొన్నారు

# నాసిరకం భోజనం పెడితే, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచుకుంటే చర్యలు

## గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 28:-**మిర్యాలగూడ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం రాత్రి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాస్టల్ లోని రాత్రి భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్ పరిసరాలు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు.బియ్యం నాణ్యతగా లేవని నాణ్యమైన బియ్యాన్ని తీసుకొని రావాలని సూచించారు, మరోసారి ఇలాంటి బియ్యంతో భోజనం పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హాస్టల్ లో టాయిలెట్స్ శుభ్రంగా లేవని ఇలా ఉండటం వల్ల దోమలు అధికమై విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి వెంటనే వాటిని శుభ్రపరచి ప్రతిరోజూ పారిశుద్ధ్యం చేయాలని హెచ్చరించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి విద్యను నేర్చుకొని తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఆహారం విషయంలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండాలని కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. మంచి ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉంటూ మంచిగా చదువుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు ఏదైనా స్టడీ మెటీరియల్స్ కావాలన్నా, స్టడీ చైర్స్ లాంటివి ఎలాంటి అవసరమున్నా తెలియజేయండి సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానన్నారు. విద్యార్థులు ఇంకా మీరు చదువుకోవడానికి ఏవైనా సమస్యలున్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చుని అన్నారు.ప్రతీ విద్యార్థి 100 శాతం మార్కులు తెచ్చుకొని గ్రేడ్ 10 సాధించి కుటుంబ సభ్యులు, గురువులు గర్వపడేలా చేసి మిర్యాలగూడకు పేరు తీసుకొని రావాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు..

# లైంగిక, వేధింపుల బాధితులకు భరోసా

**సూర్యాపేట-నవభూమి,** సమాజంలో అన్యాయానికి గురైన మహిళలు, బాలికలకు పోలీసస్టేషన్లలో కేసులు నమోదు మొదలుకొని వారికి న్యాయం జరిగే వరకు భరోసా కేంద్రం సేవలందిస్తోంది. కేసులు నమోదు విషయంలో తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. బాధిత మహిళలకు జరిగిన అన్యాయాన్ని పోలీసస్టేషన్లలో చెప్పాలంటే కొంతఇబ్బంది పడుతుంటారు. ఆ సమయంలో భరోసా కేంద్రంలో ఉండే మహిళా పోలీస్ అధికారి సమక్షంలో మహిళలు వారి బాధలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశముంది. ఆ తర్వాత కోర్టుకు వెళ్లినపుడు న్యాయ సలహాలు ఇస్తున్నారు. అదేవిధంగా శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్న వారికి భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పిస్తున్నారు. అనంతరం వారికి మనోధైర్యం కల్పించేందుకు సైకాలజిస్ట్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఒక వేళ బాధిత మహిళలకు వైద్యసేవలు అవసరమైతే వెంటనే వైద్య సదుపాయం అందిస్తున్నారు. నిరాదరణకు గురైన వారికి ఆదరణ కల్పిస్తున్నారు.మొత్తం మహిళలతోనే కేంద్రం నిర్వహణ సూర్యాపేటలో మూడేళ్ల క్రితం రాష్ట్ర పోలీస్ మహిళా శిశు భద్రత విభాగం ఆ?ధ్వర్యంలో భరోసా కేంద్రం ప్రారంభమైంది.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

◆ **అవగాహన సదస్సులో డిఎల్ఎస్సి కార్యదర్శి శ్రీవాణి**



**పెన్‌పహాడ్ ప్రతినిధి నవంబర్ 27 (నువ్వుభూమి)** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ వాణి అన్నారు బుధవారం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో బాల్ వివాహ ముక్త్ భారత్ క్యాంపెయిన్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి ధైర్యాన్ని, పట్టుదలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత పౌరులు ఎదగాలని అన్నారు ప్రస్తుత బాల్య వివాహ చట్టం అమలు గురించి ప్రభుత్వం, పోలీసులు మరియు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు గురించి తెలిపారు. అదేవిధంగా సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి అన్నారు జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్ మాట్లాడుతూ బాల, బాలికలు మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని బాల్య వివాహాల నిర్మూలనకు భాగస్వాములు కావాలని పిల్లలు ఆపదలో ఉంటే చైల్డ్ లైన్ 1098, 100 సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాల్ వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని 2030 లోపు భారత్ లో బాల్య వివాహాలులేని భారత్ గా చూడాలని జిల్లాలో విస్తృతంగా చైతన్య కార్యక్రమాలు చేస్తూ బాల్యవివాహాలు లేని భారత్ గా చేయడంలో తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అంతకుముందు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, కోశాధికారి మల్లయ్య, కమిటీ సభ్యులు ప్రవీణ్, ప్రిన్సిపాల్ రమేష్, ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసాద్, జి సి డి ఓ పూల న్, ఎ హెచ్ టి ఓ శివకుమార్, జిల్లా వెల్ఫేర్ కమిటీ సభ్యులు నాగరాజు ,బిక్షం, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, సంస్థ బాధ్యులు వగ్గు సోమన్న, వెంకటేష్ , అలెందర్, అంజలి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

## మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**మిర్యాలగూడ నవంబర్ 28:-**సమసమాజ స్థాపనకోసం, అణగారిన వర్గాల నిరంతరం కృషి చేసిన మహనీయుడు, ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. పూలే వర్ధంతి కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గురువారం పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే సమాజంలో సగభాగమైన మహిళలు అభివద్ధి చెందకుండా సమాజం పురోగతి చెందదని పూలే నమ్మి స్త్రీలు విద్యావంతులు కావాలని భావించాడు. ఇతరులకు ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడన్నారు. పూలే దంపతులు అనేక సంస్కరణలు చేపట్టి సామాజిక విప్లవానికి బాటలు వేసారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యమత్యం, మానవత్వంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించాడు పూలే. శూద్రులను, అతిశూద్రులను భావదాస్యం నుంచి విముక్తుల్ని చేయాలని భావించాడన్నారు. ప్రగతిశీల భావజాల వ్యాప్తికోసం పూలే సాహిత్యాన్ని, పత్రికారంగాన్ని ఎంచుకున్నాడన్నారు. 'గులాంగిరి, తృతీయరత్న, పౌరోహిత్యం బండారం, సార్వజనిక సత్యధర్మం, సేద్యగాడి చెర్నకోల, హెచ్చరిక ఎన్నో గ్రంథాలు రాసి, ప్రచురించారన్నారు. కార్మికుల, కర్షకుల సమస్యలు, బీదల బాధలు, సామాజిక ప్రజాస్వామ్యం సాధించటమే భారతదేశానికి ముఖ్యమని మహత్తర సందేశం ఇచ్చిన మహాత్మ జ్యోతిరావు పూలే తన గురువని భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ ప్రకటించారని తెలిపారు. కుల వివక్షను ఎదిరించి బహుజనుల బతుకుల్లో వెలుగు రేఖలు ప్రసరింపజేసిన క్రాంతిజ్యోతి, వెట్టి బతుకుల్లో తొలిపొద్దు మహాత్మ జ్యోతిరావు పూలేకు జోహార్లు ఘనంగా నివాళులర్పించి ఆశయాలు సాధించేందుకు కృషి చేద్దామని ఉద్ఘాటించారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, పట్టణ అధికార ప్రతినిధి పి.శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ డి.వీరనాయక్, డి .ప్రకాష్ నాయక్, శ్రీను ,నాగునాయక్ , నాయకులు సైదానాయక్, శ్రీను కనిగిరి, వినోద్ నాయక్, ఫయాజ్, కృష్ణా నాయక్ ఉన్నారు.

# పాఠశాలలో విద్యాబోధన,మిడ్ డే మీల్స్ పరిశీలించిన ఎంఈఓ బాలునాయక్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 28:-**పాఠశాల సందర్శనలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ పార్కు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురువారం సందర్శించి పాఠశాల తరగతులలో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను వారికి అందుతున్న మధ్యాహ్నం భోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్య వుంటే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. విద్యార్థినిల కరాటే క్లాసులు నిర్వహణను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తో కలిసి భోజనము చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి తగు సూచనలు చేశారు.



